క్లుప్తంగా

ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కొల్లాపూర్: రామానందతీర్థ ట్రస్ట్ సహకారంతో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, కంప్యూటర్ శిక్షకులు భీమయ్య వెల్లడించారు. ఎస్ఎస్‌సీ పూర్తి చేసిన వారికి ఎంఎస్ ఆఫీస్, డాటా ఎంట్రీ కోర్సులకు సంబంధిచిన శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి గల వారు ఈ నెలాఖరులోగా మంత్రి జూపల్లి కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. జూన్ 2వ తేదీ నుంచి క్లాసులు ప్రారంభమవుతాయని తెలిపారు.

పెద్దకొత్తపల్లి తహసీల్దార్‌గా శ్రీనివాసులు



పెద్దకొత్తపల్లి: స్థానిక తహసీల్దార్‌గా శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలుంటే నేరుగా వచ్చి తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని, మధ్యవర్తులను ఆశ్రయించొద్దని సూచించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ జీకే మోహన్ వనపర్తికి బదిలీపై వెళ్లారు. కలెక్టరేట్‌లో పని చేసిన శ్రీనివాసులు పెద్దకొత్తపల్లి తహసీల్దార్‌గా వచ్చారు.

ఆగ్రో కేంద్రంలో జీలుగ, జనుము విత్తనాలు

బిజినేపల్లి: ఆగ్రో రైతు సేవా కేంద్రంలో జీలుగ, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు ఏఓ నీతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 30 కేజీల జీలుగ విత్తనాల బ్యాగు ధర రూ. 2137.50 ఉండగా ఆగ్రో రైతు సేవా కేంద్రంలో 151 సంచులు ఉన్నాయన్నారు. జనుము 40 కేజీల బస్తా ధర రూ.2,510 ఉండగా.. 88 బ్యాగులు అందుబాటులో ఉన్నా యని తెలిపారు. జీలుగ, జనుము విత్తనాలు అసవరం ఉన్న రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు తీసుకుని ఏఈఓలను సంప్రదించాలని కోరారు.

జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడిగా పరశురాములు



బిజినేపల్లి: జిల్లా వి జిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో సభ్యుడిగా బిజినేపల్లి మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చిన్నగళ్ల పరశురాములు నియామకం అయ్యారు. జిల్లా విజిలెన్స్ క మిటీలో తనకు స్థానం అందించడంతో శుక్రవారం స్థానిక ఎమ్మెల్సీ కుచుకుళ్ల దామోదర్ రెడ్డిని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి శ్రద్ధతో, బాధ్యతతో నిర్వహిస్తారని పరశురాములు అన్నారు.

బొడ్రాయికి ప్రత్యేక పూజలు



వెల్దండ:మండలంలోని కొట్రలో బొడ్రాయి మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడి పంటలు, పశుసంపదను కాపాడాలని కో రుతూ మహిళలు బొడ్రాయికి నీటితో అభిషే కం చేశారు.కార్యక్రమంలో రవీందర్‌రావు, నాగరాజుగౌడ్, మల్లేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మహిళల భద్రతే ప్రధాన లక్ష్యం



తాదూరు: మహిళల భద్రతే ప్రధాన లక్ష్యం అని షీం టీం ఎస్‌ఐ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ శిక్షణలో షీం టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పోక్సో యాక్ట్, 2012, పోస్ యాక్టు 2013 అరాస్‌మెంట్ ఇంటర్నల్ కమిటీ యాప్ గురించి వివరించారు. ఎవరైనా అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తించినా.. లైంగిక దాడికి పాల్పడినా నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 87126 57676 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో భరోసా కోఆర్డినేటర్ శ్రీలత, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, షీం సభ్యుడు వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో బోధన

కందనూలు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సాంకేతికమైన పరిజ్ఞానంతో బోధన అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ సబ్జెక్టుల ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం డీఈఓ రమేష్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు.

కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ శోభారాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాజిపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

ఉపాధ్యాయులదే కీలక పాత్ర

తిమ్మాజిపేట: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సి బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ విషయంలో ఈ మధ్య కాలంలో ఉపాధ్యాయులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తాను ఎల్లప్పుడూ ఉపాధ్యాయులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీదేవి, ఎంఈఓ సత్యనారాయణశెట్టి, ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి, రీసోర్స్‌పర్సన్లు రాగసుధ, సుధాకర్‌గౌడ్, కార్తీక్‌కుమార్, విజయలక్ష్మి, సుధీర్, ఎల్లయ్య, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

తెలకపల్లి: ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు అందరూ సహకరించాలని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉపాధ్యాయులు, హెచ్ఎం శిక్షణ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

లింగాల: మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు దోహదపడుతాయని జిల్లా రిసోర్సు పర్సన్ నెహ్రూప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ బషీర్‌అహ్మద్, ఆర్పీలు బాలాంజనేయులు, ఏజాజ్, వెంకటేశ్వర్లు, సౌజన్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో పాల్గొన్న డీఈఓ రమేష్‌కుమార్



లింగాలలో శిక్షణ తరగతులను పరిశీలించిన నెహ్రూప్రసాద్

జంగయ్య కుటుంబానికి అండగా ఉంటాం



జంగయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాయకులు

బల్మూర్: కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడి అనారోగ్యంతో మృతి చెందిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పదిరె జంగయ్య కుటుంబాన్ని పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ తెలిపారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఆయన గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మండలంలోని గోదల్ గ్రామానికి చేరుకొని జంగయ్య మృతదేహానికి పూలమాలతో పాటు పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. పార్టీ గెలుపే లక్ష్యంగా గోదల్‌తో పాటు మండలాన్ని కాంగ్రెస్ కంచుకోటగా నిలిపిన వ్యక్తి జంగయ్య మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఎంపీపీగా నిస్వార్థంగా సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కాశన్న యాదవ్, సుధాకర్‌గౌడ్, నర్సింగ్‌రావు, శైలేష్, శంకరయ్య, వెంకటయ్య, అల్వాల్‌రెడ్డి, శ్రీపతిరావు, రామస్వామిగౌడ్, మశన్న పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా

మన్ననూర్: తనకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతంగా తీర్చిదిద్దిన పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కు డు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం ఉమ్మడి అమ్రాబాద్ మండలంలోని పదర, అమ్రాబాద్‌లోని జె డ్పీహెచ్ఎస్ ఆవరణలో అదనపు తరగతి గదుల ని ర్మాణానికి రూ. 2.30 కోట్లు నిధులు కేటాయించి, భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన వి ద్య, మనోవికాసంతో పాటు ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం,పాఠ్య,నోట్ పుస్తకాలు అందిస్తున్నారని తెలిపారు. అంతకు ముందు ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించి, అందుకు సంబంధించి న బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు.ఉన్నత పాఠశాల, శిక్షణ ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను శాలువాలు, బొకే లతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎంఈఓ బాలకిషన్, హెచ్ఎంలు విజయ్‌మోహన్, ఇందిరాగాంధీ, ఉపాధ్యాయులు,నాయకులు హరినా రాయణ,రామనాథం,శ్రీనివాసులు,గెంటెల గోపా ల్,బాలింగంగౌడ్, నాసరయ్య, సుబ్బదాస్, ఖైస ర్, తిరుమలయ్య, రాజారాం ,నాయకులు పాల్గొన్నారు.

‘దళితులకు న్యాయం చేయండి’

పెంట్లవెల్లి: శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో జటప్రోల్ గ్రామానికి చెందిన భూములు, ఇళ్లు కోల్పోయి తీవ్రంగా నష్టపోయామని, కానీ ఇప్పటి వరకు న్యాయం జరగలేదని తమకు న్యాయం చేయాలని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ బన్సీలాల్, తహసీల్దార్ విజయసింహకు గ్రామస్తులు వినతిపత్రం అందించారు. గ్రామ శివారులో ఉన్న 62 సర్వే నంబర్ గల భూమి 400 ఎకరాల వరకు దళిత కుటుంబాలు, ఇతరులు కొన్నేళ్లుగా సాగుచేసుకుంటున్నా ఇప్పటి వరకు పట్టాలివ్వలేదని వాపోయారు. ఎన్నోసార్లు దరకాస్తులు చేసుకున్నా ఫలితం లేకపోయిందని వాపోయారు. ఇప్పటికైనా ఈ భూ భారతి చట్టంలో అయిన సర్వే సంబంధిత రైతులకు పట్టాలిచ్చి న్యాయం చేయాలని దళిత రైతులు అధికారులనే వేడుకున్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న జటప్రోల్ రైతులు

దేశ రక్షణ అందరి బాధ్యత

కల్వకుర్తి రూరల్: పాకిస్తాన్‌లోని టెర్రరిస్ట్ స్థావరాలను ధ్వంసం చేసేందుకు కేంద్రప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా కావడంతో శుక్రవారం కల్వకుర్తిలో ప్రజలు తిరంగ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ నుంచి జాతీయ జెండాలను చేత బట్టి సైనికులకు మద్దతుగా నినాదాలు ఇస్తూ పట్టణ ప్రధాన రహదారి గుండా శివాజీ చౌరస్తా వరకు ర్యాలీ చేశారు. చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యుడు ఆచారి మాట్లాడుతూ దేశం కోసం ప్రజలందరూ ఒక్కటిగా కదలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, రాంభూపాల్‌రెడ్డి, రాఘవేందర్‌గౌడ్, బాబిదేవ్, చందుముదిరాజు, మధు, శంకర్, చంద్రకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

కల్వకుర్తి రూరల్: ఇటీవల విడుదలైన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వాసవీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించారు. శుక్రవారం వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటర్‌లో మొదటి స్థానం సాధించిన వర్షిత్‌కు రూ.5 వేలు, ద్వితీయ స్థానం సాధించిన భరద్వాజ్‌కు రూ.3 వేలు, పదో తరగతి ప్రతిభ చాటిన ప్రశాంత్‌కు రూ.5 వేలు, చందనకు రూ.3 వేల నగదు ప్రోత్సాహకం అందించారు. కార్యక్రమంలో వాసవీ సేవా ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు, ఆలయ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు, ప్రసాద్, శేఖర్, మనోహర్, శ్రీనివాసులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను సన్మానిస్తున్న రమేష్‌బాబు

పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళి



ఉప్పునుంతల: స్వాతంత్ర్య, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం సీపీఎం నాయకులు మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు దేశ్యానాయక్, మండల కార్యదర్శి చింతల నాగరాజు, నాయకులు ఉస్సేన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: మండలంలోని సింగారంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దేశ్యానాయక్, సైదులు, అంజయ్య, రాములు, అంతయ్య, బుచ్చయ్య, శ్రీను, జైపాల్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు

ఊర్కొండ: ముచ్చర్లపల్లికి చెందిన దారా బంగారయ్యకు సీఎంఆర్‌ఎఫ్‌కు నుంచి మంజూరైన రూ.33 వేల చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కుడుముల శ్రీకాంత్‌రెడ్డి, దార జంగయ్య, బంగారయ్య, రాఘవేందర్‌గౌడ్, ఆంజనేయులు, రమేష్, విష్ణు, ప్రశాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు .

ఎంపీ డీకే అరుణకు ఎఫ్‌సీఐ బాధ్యతలపై హర్షం

కొల్లాపూర్: మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌సీఐ) తెలంగాణ రాష్ట్ర కన్సులేటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమించడంపై బీజేపీ కొల్లాపూర్ మండల అధ్యక్షుడు కేతూరి నారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఆహార ధాన్యాల సేకరణ, నిల్వలు, పంపిణీ వంటి కార్యక్రమాలను ఆమె సమర్థవంతంగా నిర్వహించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

తాడూర్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. విద్యార్థులకు కరాటే, డ్యాన్సు, కోలాటం వంటి వాటిపై శిక్షణ ఇచ్చినట్లు హెచ్ఎం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఎర్రోళ్ల వెంకటస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం: కేసు నమోదు

కల్వకుర్తి టౌన్: బస్టాండ్‌లో బస్సు ఎక్కేందుకు వచ్చిన మహిళ కనిపించకుండా పోయిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తెల్కపల్లి మండలంలోని దాసుపల్లి గ్రామానికి చెందిన రేవమ్మ, తన కుమారుడు కిషోర్‌తో కలిసి కల్వకుర్తి బస్టాండ్‌కు గురువారం రాత్రి 8 గంటల సమయంలో చేరుకున్నారు. ఇద్దరూ కలిసి తెల్కపల్లి బస్సు ఎక్కేందుకు చూస్తుండగా, కుమారుడు బస్టాండ్‌లోని టాయిలెట్‌కు వెళ్లి వచ్చి చూసే సరికి రేవమ్మ కనిపించలేదు. బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవటంతో శుక్రవారం కుమారుడు కిషోర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



తెలకపల్లిలో ధాన్యం తేమ శాతం పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

తెలకపల్లి: వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, గోదాంలకు తరలించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం తెలకపల్లితో పాటు చిన్నముద్దునూరు సింగిల్ విండక్ష గోదాంను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్యాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. జిల్లాలో వరిధాన్యం నిల్వలు అధికంగా ఉన్నాయని, లారీలను అదనంగా సమకూర్చి వేగంగా గోదాంలకు తరలించాలన్నారు. 222 కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం సేకరిసున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జాకీర్‌అలీ, ఏపీఎం చంద్రయ్య, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

తాడూరు: మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ రమణరావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్టీఏ కమిషన్ సభ్యుడు గోపాల్‌రెడ్డి, వినోద్ కుమార్, రాజశేఖర్, వెంకటయ్య, శ్రీనివాసులు, నిరంజన్ పాల్గొన్నారు.

‘కంపెనీ పనులు నిలిపివేయాలి’

వెల్దండ: మండలంలోని నారాయణపూర్ శివారులో వ్యవసాయ పొలం సర్వే నంబర్ 306లో నిర్మిస్తున్న బొక్కల కంపెనీతో వాతావారణం కాలుష్యం అవుతుందని, వెంటనే నిర్మాణ పనులు నిలిపివేయాలని కోరుతూ తుంకిబండతండా వాసులు శుక్రవారం తహసీల్దార్ కార్తీక్‌కుమార్, ఎస్‌ఐ కురుమూర్తికి వేరువేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా బొక్కల కంపెనీ నిర్మాణం చేస్తున్నారని ఆరోపించారు. దీంతో వ్యవసాయ పొలాలు నిర్జీవం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బోరు బావుల్లో నీరు కలుషితమై పశువులు, ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బక్యానాయక్, తండావాసులు పాండునాయక్, విజయ్, బద్యానాయక్, లాలునాయక్, వినోద్ తదితరులు ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న తండావాసులు

ఘనంగా వీరనాగమ్మ ఉత్సవాలు



వెల్దండ: మండలంలోని కొట్ర గ్రామంలో గౌడలు వీరనాగమ్మ ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేసి, బోనాలతో నైవేద్యం సమర్పించారు. అనంతరం బండారు వేశారు. కార్యక్రమంలో నాగేష్ గౌడ్, నాగయ్యగౌడ్, నాగరాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

గ్రిల్స్ ఏర్పాటు చేయండి

లింగాల: మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మొదటి, రెండో అంతస్తులో ఉన్న తరగతి గదులకు ఎదురుగా స్టీల్ రాడ్స్‌తో గ్రిల్స్ ఏర్పాటు చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. తరగతి గదులు, విద్యార్థులు బస చేసే గదులకు ఎదురుగా ఉన్న గోడల ఎత్తు తక్కువగా ఉండడంతో విద్యార్థినులు ప్రమాదం బారిని పడే అవకాశాలు ఉంటాయని వాపోతున్నారు. ప్రమాదాలు జరగకముందే ముందు జాగ్రత్తగా గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

తిమ్మాజిపేటలో చోరీ

తిమ్మాజిపేట: మండల కేంద్రంలో గురువారం అర్ధరాతి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు ఎస్‌ఐ హరి ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎస్‌ఐ కథనం మేరకు.. రాజస్థాన్‌కు చెందిన వ్యాపారి తిమ్మాజిపేటలో ఐదేళ్లు టీ పాయింట్ నడుపుకుంటున్నాడు. యధావిధిగా గురువారం రాత్రి టీ పాయింట్ మూసి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం ఉదయం 5.30 గంటలకు వెళ్లి చూడగా తాళం పగులగొట్టి అందులో ఉన్న రూ.5వేల విలువ గల వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

స్నేహితుడికి ఆర్థికసాయం

వెల్దండ: మండలంలోని గుండాల గ్రామానికి చెందిన కొమ్ము శేఖర్ ఇటీవల ప్రమాదశాత్తు విద్యుత్ స్తంభం నుంచి కిందపడడంతో కుడి చేయి కోల్పోయాడు. దీంతో 2010–11 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న తోటి స్నేహితులు బాధుతుడికి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు తగుళ్ల కొండల్, సాయిబాబా యాదవ్, చంద్రకాంత్‌గౌడ్, సీహెచ్ మహేందర్, పరమేష్‌గౌడ్, మల్లేష్, ప్రవీణ్, ధర్మరాజు, శివరాజ్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

అబద్ధాలు ప్రచారం చేయడం సరికాదు

మన్ననూర్: కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ నాయకులే వాళ్లే బాంబులు పెట్టి కూల్చారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడే ముందు తన విలువలు పరీక్షించుకోవాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సంబు వెంకటరమణ ఎద్దేవా చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ నాయకులు ఏడాదిన్నర తర్వాత హద్దులు దాటి అబద్ధాలు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. అధికారం కోల్పోయిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయనిదే కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు నిద్రపట్టట్లేదన్నారు. గడీల పాలన చేసిన కేసీఆర్‌కు ప్రజా పాలన నచ్చట్లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో రాజ్‌గోపాల్, సూర్యం, కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యాధికారులు అందుబాటులో ఉండాలి

తిమ్మాజిపేట: మండల పశువైద్యాధికారులు, పశువైద్య సిబ్బంది పాడి రైతులకు అందుబాటులో ఉండి తగిన సేవలు అందించాలని జిల్లా పశువైద్యాధికారి జ్ఞానశేఖర్ ఆదేశించారు.మండలంలోని మరికల్‌లో శుక్రవారం ఉప పశువైద్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ పశువైద్య శాఖ తరపున గ్రామాల్లో నిర్వహిస్తున్న శిబిరాలను రైతులు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పశువైద్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, జేవీఓ విజయలలిత,ఓఎస్‌లు యాదగిరి,శాంతయ్య ఉన్నారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

బిజినేపల్లి: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు తప్పనిసరిగా చట్టాలు, నేరాలు, శిక్షలపై తప్పకుండా అవగాహన కల్పించాలని, అది ఉపాధ్యాయుల బాధ్యత అని ఎస్‌ఐ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఎస్ చట్టాలపై అవగాహన కల్పించారు. త రుచుగా తమ వద్దకు వచ్చే సమస్యలను, వాటి వల న వాళ్ల జీవితాలు ఏవిధంగా నాశనం అవుతున్నా యో వివరించారు. ప్రధానంగా వివాహేతర సంబంధాలు, సైబర్ నేరాలు వంటి వాటి గురించి విద్యార్థులకు కనీసం అవగాహన ఉండాలని సూచించారు.

గ్రూప్ - 2కు ఉపాధ్యాయుడి ఎంపిక



కొల్లాపూర్ రూరల్: కొల్లాపూర్ మండలం ఎన్మన్‌బెట్ల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మహేష్‌కుమార్ గ్రూప్–2లో ఫలితాల్లో 377 మార్కులతో 306 ర్యాంకు సాధించాడు. బుధవారం రాత్రి విడుదల చేసిన 1:1 జాబితాలో చోటు సంపాదించాడు. పెంట్లవెల్లి మండలంలోని వెంగంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రూప్స్ కోసం ఏళ్లుగా సొంతంగా ప్రిపేర్ అయ్యానని, 1:1 జాబితాలో చోటు సంపాదించడం ఆనందంగా ఉందన్నారు.తన విజయానికి కృషిచేసిన అమ్మమ్మ, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. కష్టపడి చదివే విద్యార్థులకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. గ్రూప్ 2 ఎంపికపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తిమ్మాజిపేట: మండలంలోని ఇప్పలపల్లి బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ తండ్రి ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి గ్రామంలోని బాధితుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జోగు ప్రదీప్, వేణుగోపాల్‌గౌడ్, హర్యనాయక్, సైఫుద్దీన్, శ్యామ్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే చర్యలు

కొల్లాపూర్: ఎరువులు, విత్తనాలను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ డీలర్లకు ఇన్‌చార్జ్ ఏడీఏ చిన్నహుస్సేన్ యాదవ్ హెచ్చరించారు. శుక్రవారం కొల్లాపూర్ రైతువేదికలో ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. కోరమాండల్ కంపెనీ సహకారంతో డీలర్లకు పోస్ మిషన్లు అందజేశారు. జూన్ నుంచి ఫర్టిలైజర్ సేల్స్‌కు సంబంధించిన లావాదేవీల వివరాలు, స్టాక్ రిజిస్టర్, బిల్‌బుక్ వివరాలను పోస్ మిషన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఎమ్మార్పీ ధరల ప్రకారమే ఎరువులు, విత్తనాలు విక్రయించాలన్నారు. కార్యక్రమంలో శివ, ఏఈఓలు వికాస్, శిరీష, నాగజ్యోతి తదితరులు ఉన్నారు.